www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 7 మే 2024 8 పేజీలు


వైఎస్ఆర్


అన్నమయ్య

కమలాపురం దక్కేదెవరికో!

వైసిపి, టిడిపి మధ్యే ప్రధాన పోటీ

ఇండియా వేదిక తరుపున చంద్ర

సంక్షేమ ఓట్లపై వైసిపి ఆశలు

పార్టీ బలమే ఊపిరిగా టిడిపి




కమలాపురం అసెంబ్లీ బరి ఉత్కంఠను కలిగిస్తోంది. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. నేను సైతం అంటూ ఇండియా వేదిక తరుపున సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర బరిలో నిలిచారు. వైసిపి తరుపున బరిలో నిలిచిన పి.రవీంధ్రనాధరెడ్డి గెలుపుపై ధీమాగా ముందుకు సాగుతున్నారు. టిడిపి తరుపున యువకుడైన పుత్తా చైతన్యరెడ్డి తొలిసారి బరిలో నిలిచారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ముందు ఇద్దరు సీనియర్లు టిడిపిని వీడి వైసిపిలో చేరిపోవడం టిడిపి విజయావకాశాలను ఏమాత్రం ప్రభావితం చేసే అవకాశం ఉందనే అంశం చర్చ నీయాంశంగా మారింది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కమలాపురం అసెంబ్లీ ఎన్నిక హోరాహోరీగా సాగుతోంది. ఇక్కడ 2,04,169 మంది ఓటర్లు ఉన్నారు. కమలాపురం, వల్లూరు, చింత కొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపు నాయునిపల్లి మండలాలు ఉన్నాయి. రెండు దఫాలుగా వైసిపి తరుపున రవీం ద్రనాథరెడ్డి గెలుపొందుతూ వస్తున్నారు. 2024 ఎన్నికల్లో గెలిస్తే హ్యాట్రిక్ లభించే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. టిడిపి తరుపున సీనియర్ నాయకులు పుత్తా నరసి ంహారెడ్డి కుమారుడు పుత్తా చైతన్యరెడ్డి బరిలో నిలిచారు. యు వకుడు ఉత్సాహవంతుడైన చైత న్యరెడ్డి చరిత్రను తిరగరాయాలనే కసితో ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

ఆధిక్యత మారేనా!

కమలాపురం అసెంబ్లీలో ఆధిక్యత సవాల్‌గా మారింది. కొన్నేళ్లుగా టిడిపికి కమలాపురం, వల్లూరు, చింత కొమ్మదిన్నె మండలాలు, అధికార వైసిపికి చెన్నూరు, పెండ్లిమర్రి, వీరపు నాయునిపల్లి మండలాల్లో ఆధిక్యాన్ని కలిగి ఉంది. తాజాగా చెన్నూరు మం డలం



నుంచి ఫిరాయింపులు పెరగడంతో చెన్నూరు, చింతకొమ్మదిన్నె ఫిఫ్టీ ఫిఫ్టీ ఓట్లు లభించే అవకాశం ఉంది. టిడిపి, వైసిపి మధ్య తీవ్ర పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయనే చర్చ పెద్దఎత్తున నడుస్తోంది. ప్రతి దఫా ఇటువంటి చర్చ నడుస్తుండడం, పోలింగ్, కౌంటింగ్ నాటికి పూర్తి వ్యతిరేక ఫలాలు రావడం పరిపాటిగా మారింది. 2019 ఎన్నికలు మినహాయిస్తే కొన్ని దశాబ్దాల ఎన్నికలను పరిశీలిస్తే నాలుగు వేల నుంచి 10 వేలలోపు మెజార్టీతో గెలుస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. సీనియర్ నాయకులు పుత్తా నరసి ంహారెడ్డి బరిలో నిలిచి ఉంటే టిడిపి గెలిచే ఉండేదనే వాదన వినిఎ ి స్తోంది. నాలుగు దఫాలుగా ఆయన ఓడి పోవడం వల్ల కలిగిన సాను భూతి కలిసొచ్చే అవ కాశం ఉందనే వాదన పెద్దఎత్తున వినిపిస్తోంది.

టిడిపిని వీడిన సీనియర్లు

ఎన్నికల నోటిఫికేషన్ ముంగిట మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, సాయినాథ్‌శర్మ వైసిపిలో చేరడం చర్చ నీయాంశంగా మారింది.

2లో

న్యాయం కోసం

పోరాటం చేస్తున్నా


ప్రొద్దుటూరు ప్రచార సభలో మాట్లాడుతున్న వైఎస్.షర్మిల

- **అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ప్రొద్దుటూరు**
- **దోచుకోవడమే ఎమ్మెల్యే లక్ష్యం**
- **పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల**

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

వివేకానందరెడ్డి హత్య జరిగి ఐదేం డ్లవుతున్నా న్యాయం జరగలేదని అందుకే ప్రజాకోర్టులో కొంగుచాచి న్యాయాన్ని అర్థిస్తున్నా మన్నామని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలోని పలు కూడళ్లలో ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో షర్మిల మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగ వివేకా నందరెడ్డి రక్తం న్యాయం కోసం ఘోసిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రరాష్ట్ర విడిపోయి పదే ళ్లవుతున్నా కనీసం 10 పరిశ్ర మలైనా రాలేదన్నారు. ఈ పదేళ్ల సగభాగం చంద్రబాబు, మిగిలిన సగభాగం జగన్ ముఖ్య మంత్రులుగా రాష్ట్రాన్ని పాలిం చారని పరిశ్రమలు రానందున ఇక్కడి యువత పక్క రాష్ట్రాలకు తమ ఉపాది కోసం వలసపోవల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇదిట్లే కొనసాగితే రాష్ట్రం యువతలేని రాష్ట్రంగా తయారవుతుందని వాపోయారు. పదేళ్ల తరు వాతైనా మనకు మిగిలింది చేతికి చిప్పేనన్నారు. అన్ని తానే చేశానని గొప్పలు చెప్తున్న జగన్ ప్రజల చెవిలో పూలు కాదు ఏకంగా క్యాబేజి పెట్టాడని దుయ్యబట్టారు. దివంగత నేత వైఎస్ఆర్ హయాంలో చౌకదుకాణాల ద్వారా 11 రకాల నిత్యావసర సరుకులు పేదలకు అందేవని జగన్ హయాంలో కేవలం ఒక సరుకు మాత్రమే పేదలకు అందుతోందన్నారు. గత ఎన్నికల్లో అమ్మఒడి అందరికీ ఇస్తానని నమ్మబలికిన జగన్ తీరా ముఖ్యమంత్రి అయ్యాక ఒకరికే ఇస్తానని వంచించారని మిగిలిన బిడ్డలను జగన్‌కు దత్తతివ్వాలా అని సూటిగా ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలతో సహా ప్రపంచమంతా అభివృద్ధిలో దూసుకుపోతోంటే మన రాష్ట్రం కనీసం రాజధాని లేని రాష్ట్రంగా కునారిల్లిపోతుండడం బాధా కరమన్నారు. కడప ఎంపీగా ఉన్న అవినాష్ ఏనాడైనా కడప అభివృద్ధి గురించి పార్లమెంట్‌లో మాట్లాడారా అని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ గురించి అడిగారా, ఎప్పుడు ఢిల్లీకి పోయినా తన కేసులనుంచి బయటపడ్డానికే సమాయాన్ని వెచ్చించారు గాని తనకు అండగా నిలబడిన

2లో


మహిళలను ఆప్యాయంగా పలకరిస్తున్న షర్మిల



కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో అభివాదం తెలియజేస్తున్న ఇండియా వేదిక నాయకులు వైఎస్.షర్మిల, వి.శ్రీనివాసరావు, రామకృష్ణ, ఓబులేసు, అభ్యర్థి చంద్ర, జి.చంద్రశేఖర్, మనోహర్, ఐఎన్ సుబ్బమ్మ, పలువురు

వార్త మెయిన్‌లో

లీగల్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి 2లో

ఏక పక్షమేనా.. గెలుపుపై ధీమాగా జగన్.. శ్రమిస్తున్న బిటెక్.రవి 4,5లో

అధ్వానం..గ్రామీణ రోడ్లు 7లో

పటిష్టంగా ఇవిఎం స్ట్రాంగ్ రూముల భద్రత 8లో

న్యాయం కోసం..

(మొదటిపేజీ తరువాయి) ప్రజల మేలు గురించి ఒక్కనాడు కూడా ఆలోచించలేదని విమర్శించారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే బాగా సంపాదించాడట, యధేచ్చగా బెట్టింగ్‌లు, గుట్కా, మట్కా వ్యాపారం, దొంగనోట్ల బిజినెస్, మూడు పువ్వులు..ఆరు కాయలుగా దోపిడీలు చేస్తున్నారని విమర్శించారు. దోచుకున్న డబ్బు మొత్తం మీదేనన్నారు. ఎంత ఇచ్చినా తీసుకోండని చెప్పారు. ఆలోచన చేసి ఈ సారి ఓటు వేయండని తెలిపారు. దోచుకునే వారు ఎవరు? పని చేసే వారు ఎవరు? ఆలోచన చేసి ఓటు వేయాలని కోరుతున్నానని పేర్కొన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నజీర్ ప్రసంగిస్తూ ప్రాంతీయ పార్టీల ద్వారా అభివృద్ధి జరగదని విభజనహామీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీకి మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆమ్‌ఆద్మి తరపున పోటీలో ఉన్న దస్తగిరి ప్రసంగించారు. కార్యక్రమంలో పార్టీ అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

కమలాపురం..

(మొదటిపేజీ తరువాయి) పెద్దచెప్పలి, కోగటం ప్రాంతాలకు వీరిద్దరి ప్రభావం పరిమితమైనప్పటికీ రాజకీయంగానే నష్టమనే వాదన వినిపిస్తోంది. వీరిద్దరి కారణంగా పెద్దఎత్తున ఓట్లు పోయే అవకాశాలు లేకున్నా, పొలిటికల్ మైండ్‌గేమ్‌ను తలపించిందని మాత్రం చెప్పవచ్చు. పార్టీ ఫిరాయింపుల ప్రభావం ఉండదనీ చెప్పలేం. అతి స్వల్ప మెజార్టీతో గెలిచే అవకాశాలు ఉన్నచోట ప్రతి ఓటూ, పరిణామమూ కీలకమనే సంగతిని గమనించాలి.

ఇండియా వేదిక ప్రభావంపై మల్లగుల్లాలు

వైసిపి, టిడిపి అభ్యర్థులకు ధీటుగా ఇండియావేదిక ముమ్మరంగా ప్రచారం సాగిస్తోంది. ఇండియా వేదిక అభ్యర్థిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర శ్రామికజన, మైనార్టీ, బిసి ఓట్లను ప్రభావితం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపు అవకాశాలను సవాల్ చేస్తున్నతీరు ఆసక్తిని కలిగిస్తోంది. గతంలో అధికార, ప్రతిపక్ష పార్టీల పొత్తుభాగంగా సిపిఐ వీరపునాయునిపల్లి జడ్‌పిటిసి స్థానాన్ని కైవసం చేసుకున్న అనుభవం ఉంది. ఇండియా వేదిక అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నతీరు ఓటర్లను ఆకర్షిస్తోంది. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి అభ్యర్థుల్లో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ పార్టీల కలయికతో కూడిన ఇండియా వేదిక కొల్లగొట్టే ఓట్లు ఎవరి కొంప ముంచుతాయోననే ఆందోళన నెలకొంది.

జాఫర్ అమీర్ ఉర్దూ సాహితీ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉర్దూ వాలే సంస్థ, అమీరున్నిసా విద్య, సంక్షేమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రవీంద్ర నగర్‌లోని కార్యాలయంలో ప్రముఖ ఉర్దూ కవి రచయిత జాఫర్ అమీర్ 85వ జయంతి రోజున ఉర్దూ కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రోగ్రాం కన్వీనర్ అన్వర్ హాది మాట్లాడుతూ జాఫర్ అమీర్ ఉర్దూ సాహితి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గొప్ప మానవతావాది అన్నారు. సభకు అధ్యక్షత వహించిన రిటైర్డ్ ఉర్దూ ప్రొఫెసర్ ఖాసీం అలి ఖాన్ మాట్లాడుతూ ఉర్దూ చరిత్రలో మైలురాయిగా దాదాపు పదికి పైగా రచనలు రచించిన గొప్ప రచయిత జాఫర్ అమీర్ పేరు పొందారని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఇక్బాల్ ఖుస్రూ ఖాద్రి, గౌరవ అతిథిగా అంజుమన్ తరఖి ఉర్దూ జిల్లా శాఖ అధ్యక్షుడు సత్తార్ ఫైజి, ప్రధాన వక్తగా వైవీయూ ఉర్దూ లెక్చరర్ సాహిల్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం కడప జిల్లా ప్రముఖ ఉర్దూ విశ్రాంత ఆచార్యులు సత్తార్ సాహిర్, వసీలా డైరెక్టర్ మహమూద్ షాహిద్, డాక్టర్ వసివుల్లా బుక్తియారి. డాక్టర్ ఖాజ పీర్, మహబూబ్ ఖాన్, గౌస్ ఖాన్, తమ కవితలతో ప్రేక్షకులను మిక్కిలి అలరించారు. కార్యక్రమంలో రూట స్థాపకులు హిదాయతుల్లా, ఉర్దూ వాలే కార్యదర్శి జంషీద్, ఎల్ఐసి అధికారి సలాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కన్వీనర్ అన్వర్ హాది

లీగల్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప

ప్రజలు ఎవరైనా తమ సమస్యల లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను సందర్శిస్తే వారి సమస్యలను అర్జీల రూపంలో తీసుకుని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం కడప నగరంలోని మండల రెవెన్యూ కార్యాలయంలోని గల లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ క్లినిక్ లో ఉన్న పారా లీగల్ వాలంటరీతో మాట్లాడారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌కు వచ్చిన వారితోనూ మాట్లాడారు. లీగల్ ఎయిడ్ క్లినిక్, పారా లీగల్ వాలంటరీ విధివిధానాలను తెలియజేశారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ జె. సురేష్ సహాయ, ప్రజలు పాల్గొన్నారు. **ప్రభుత్వ బాలుర వసతి గృహాలు పరిశీలన ..** కడప నగరంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని జడ్జి బాబా ఫక్రుద్దీన్ సందర్శించారు. పిల్లలు ఏయే తరగతులు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. వంటశాలను, తరగతి గదులను పరిశీలించారు, .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు, విద్య విలువైందని, క్రమశిక్షణతో అభ్యసించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వేసవిలో పిల్లల ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము సూపరిండెంట్, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

తక్కువ బరువుతో పుట్టిన పిల్లల పట్ల అపోహలొద్దు

- డాక్టర్ నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

తక్కువ బరువుతో పుట్టిన పిల్లల పట్ల తల్లిదండ్రులకు అపోహలొద్దని చెన్నై చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం ఆసుపత్రి 10వ వార్షికోత్సవం సందర్భంగా తక్కువ బరువుతో పెట్టిన పిల్లలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా తమ వద్ద చికిత్స తీసుకుని పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉన్న వారితో కలిసి కేక్ కట్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఒక కిలో కంటే తక్కువ బరువుతో పుట్టిన వారు అనేకమంది ఉన్నారని పేర్కొన్నారు. ఇలాంటివారు మానసికంగా ఎదుగుదల ఉండదనే అపోహ చాలా మందిలో ఉంటుందని చెప్పారు. వీరు ఎలాంటి అవలక్షణాలు లేకుండా అందరి పిల్లల వలె ఎదుగుదల ఉండడం గొప్ప విషయం అన్నారు. తమ వద్ద అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉండడం ద్వారా త్వరగా కోలుకుంటున్నారని పేర్కొన్నారు. నెలలు నిండకుండా బరువు తక్కువతో పుట్టిన వారికి సరైన సమయంలో సక్రమమైన వైద్యం అందితే మిగతా వారిలాగా సాధారణ జీవితం కొనసాగిస్తారని తెలిపారు.



తక్కువ బరువుతో పుట్టిన పిల్లలతో డాక్టర్ నాగార్జునరెడ్డి

జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలకు విశేష స్పందన

- అసోసియేషన్ కార్యదర్శి ఎ.రెడ్డి ప్రసాద్

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో గల క్రికెట్ నెట్స్‌లో సీనియర్స్, అండర్ -23, అండర్ -19 జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలు నిర్వహించారు. ఎంపికలకు విశేష స్పందన లభించింది. జిల్లా జట్ల ఎంపికలను జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికల్లో మంచి ప్రతిభ కనబరిచి ప్రాబబుల్స్‌కు ఎంపికైన వారికి త్వరలో ప్రాబబుల్స్ మ్యాచ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ప్రాబబుల్స్ మ్యాచ్లలో మంచి ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సీనియర్స్ విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికైన 50 మంది లో 32 మందిని ప్రాబబుల్స్‌కు ఎంపిక చేసినట్లు తెలిపారు. అండర్ -23 విభాగంలో 70 మంది గాను 42 ఎంపికయ్యారు, అండర్ -19 విభాగంలో సుమారు 120 మందికి గాను 60 మంది ఎన్నికయ్యారని చెప్పారు. సెలక్టర్లు నజీర్ అహ్మద్, అబ్దుల్ రహమాన్ ఫరూక్, శివ ప్రసాద్, ఆనంద్ కుమార్, పైడికాలవ విజయ్ కుమార్, ముని కుమార్‌రెడ్డి, విష్ణు మోహన్‌రావు వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ఎం. సాయి పృధ్వి తేజ్, సిరాజుద్దీన్ దౌల, సంజయ్ కుమార్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



ఎంపికలను పరిశీలిస్తున్న అసోసియేషన్ కార్యదర్శి ఎ. రెడ్డిప్రసాద్

రక్తదానం అభినందనీయం

ప్రజాశక్తి కడప అర్బన్

ఖున్ కా రిష్తా చైర్మన్ యం.తారిఖ్ అలి ఆధ్వర్యంలో మండుటెండలో సైతం రక్తదానం చేయించారు. రిమ్స్ ఆసుపత్రిలో ప్రమాదం జరిగిన రోగులకు మెరుగైన చికిత్స నిమిత్తం డాక్టర్లు రక్తం అత్యవసరమని సూచించారు. సోమవారం ఈ విషయం ఖున్ కా రీష్టా చైర్మన్ యం.తారిఖ్ అలికి సమాచారం అందించగా సానుకూలంగా స్పందించారు. రిమ్స్‌కు స్వచ్ఛందంగా వచ్చి ఓ పాజిటివ్ రక్తదానం చేసి సేవ ఉదారతని చాటుకున్నారు. అత్యవసర సమయాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన శాస్వత రక్తదాతలు ఖలీల్, జాకీర్. వీరికి మధుసుధన్ రాజు కుటుంబ సభ్యులు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. మండుటెండలో సైతం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన రక్తదాతలందరు ఆపద్బాంధవులుగా నిలిచినందుకు ఖూన్ కా రిష్త చైర్మన్ యం.తారిఖ్ అలీ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రిమ్స్ బ్లడ్ బ్యాంక్ టెక్నీషయన్ హరి, టిడిపి నాయకుడు హమీద్ బుఖారి,పేషంట్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కడప అర్బన్

కందుల విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) పుట్టినరోజు సందర్భంగా నగరంలోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) దగ్గర మెగా రక్తదాన శిబిరాన్ని కెఎస్ఆర్ఎం కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం వారు నిర్వహించారు. దాదాపు 55 మంది కళాశాల సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తిబీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ సీనియర్ ఆఫీసర్ ఆర్. నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ వంశీ నాయక్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సురేష్ బాబును, విద్యార్థిని,విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.



రక్తదానం చేస్తున్న కళాశాల సిబ్బంది

ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

కడప అర్బన్ : దేశంలో ఇప్పటి వరకు బిజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదని, రాష్ట్రంలో వైసిపి ప్రజల భూములు కాజేసే ందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకు వచ్చిందని టిడిపి కడప పార్లమెంటు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ అభ్యర్థి మాధవి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల భూములు కబ్జా చేసేందేకే జగన్ ప్రభుత్వం లాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో లాండ్ టైటిలింగ్ చట్టం 2023, అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు వైసిపి ప్రభుత్వం జీవో నంబర్ : 512 ను తెచ్చిందని పేర్కొన్నారు. ఏపీ ల్యాండ్ అథారి టీని ఏర్పాటు చేసి దానికి చైర్ పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023, డిసెంబర్ 29న ఉత్తుర్యులిచ్చారని తెలిపారు. లాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొ ట్టడం ద్వారా రూ.8లక్షల కోట్లు స్వాహా చేశారని తెలిపారు. వైసిపిని ఓడించి.. టిడిపిని గెలిపించి మన భూ హక్కులు కాపాడు కుందామని పేర్కొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి

కడప అర్బన్ : జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనరల్ ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసే ఉద్యోగులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులరెడ్డి, మనోహర్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్న కారణంగా తక్షణమే నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పోలింగ్ అధికారులకు, ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది, సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు.

తలసేమియాను తరిమేద్దాం

కడప అర్బన్ : తలసేమియాను తరిమేద్దామని సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుక్‌సెల్లర్స్ ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వహించే ప్రపంచం తల సేమియా దినోత్సవం జయప్రదం చేద్దామని పిలుపు నిచ్చారు. సోమవారం బుక్ సెల్లర్స్ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమ్స్ హాస్పిటల్ సహకారంతో తల సేమియా పిల్లలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు మైలాపురం జగదీష్,అధ్యక్షులు కుంజేటి శ్రీనివాసరావుతోకలిసి ఆయన మాట్లా డుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజానీకాన్ని భయపెడుతున్న వ్యాధుల్లో తలసేమియా ఒకటి అన్నారు.సమావేశంలో కొమరు కిరణ్, టి. రాఘవేంద్ర కుమార్ పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

కడప అర్బన్ : శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, వెంకటగిరి, తిరుపతి జిల్లాలో 53 సీట్లకు, తమిళనాడులోని సేలంలో 12 సీట్లకు, కర్ణాటకలోని గడగ్‌లో నాలుగు సీట్లకు మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత జోలి శాఖ అధికారి నాగరాజారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు పదవ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. ఈ ఏడాది జూలై 1 నాటికి బిసి, జనరల్ కేటగిరి వారు 15 నుంచి 23 సంవత్సరాల మధ్య వయసు ఉండాలని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 15 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. మూడు సంవత్సరాల హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ టెక్నాలజీ డిప్లమో కోర్సు లో ఇంటర్మీడియట్ ఎంపీసీ, ఒకేషనల్ (టెక్స్టైల్స్), ఐటిఐ రెండు సంవత్సరాలు కోర్సులో ఉత్తీర్ణులైన అభ్యర్థులు నేరుగా డిప్లమో రెండవ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులు జూన్ 1 వరకు స్వీకరిస్తారన్నారు.

'సూపర్ సిక్స్' పథకాలతో ప్రజలకు లబ్ధి : 'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం

సూపర్ సిక్స్ పథకాలతో పేదల లబ్ధి చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గ్రామములోని వడ్డిపల్లె, రాజులపల్లె, చిన్న కొండవాండ్లపల్లెలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్‌టిసి ప్రయాణం ఉచితం, 18ఏళ్ళ నిండిన మహిళలకు నెలకు రూ.1500, చదువుకునే పిల్లలకు ఏడాదికి రూ.15వేలు, నిరుద్యోగులకు యువగళం కింద రూ.3వేలు నిరుద్యోగ భృతి అందిస్తారని చెప్పారు. వృద్ధులకు నెలకు రూ.4వేలుకు విభిన్న ప్రతిభావంతులకు రూ.6వేలు పింఛన్ అందిస్తారన్నారు. అభివృద్ధి కోసం టిడిపి ఆదరించాలని కోరారు. 13న జరిగే ఎన్నికల్లో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఆదరిస్తే రాయచోటి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. చంద్రబాబుతో అవినీతిలేని పాలన అందుతుందన్నారు. టిడిపి మండల నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మదనపల్లి అభివృద్ధే లక్ష్యం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె

నియోజకవర్గం ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే తాగు, సాగునీటి కష్టాలు తీర్చేందుకు ఉచిత బోర్లు వేయడానికి 24 గంటల వ్యవధిలోనే శ్రీకారం చుడుతానని అన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తూ ప్రతివారం ఉచిత మెగా హెల్త్ క్యాంపులు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన సాధించడం కోసం వడ్డీ లేని రుణాలు 25 వేల రూపాయలు వరకు అందింస్తూ అండగా ఉంటామని అన్నారు. క్రీడల్లో యువత కోసం నియోజకవర్గం లోని ప్రతి మండలంలోనూ స్టేడియం ఏర్పాటు చేయడంతో పాటు నేర్చుకొనే వారికోసం ప్రాక్టీస్ నెట్స్ నెలకొల్పుతానని అన్నారు. యువ వికాసం పేరుతో ప్రతి ఏడాది జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఐదు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. మల్లెల ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత పదేళ్ళుగా అనేక సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వివిధ రకాల టోర్నమెంట్లు, ఉచిత వివాహాలు తోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. టిడిపి, వైసిపి పాలన పనితీరును ప్రజలు ప్రత్యక్షంగా చూసి విసిగిపోయారని, నోటుతో ఓట్లను కొనడానికి తెర తీశారన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి, నియోజకవర్గాన్ని కాపాడుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

గుర్రంకొండ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద వర్గాలకు మేలు చేగురుతుందని పీలేరు కాంగ్రెస్ అభ్యర్థి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గుర్రంకొండ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా చెల్లెలు షర్మిల అడుగుతున్న ప్రశ్నలకు అన్న జగన్ నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. వైసిపికి 30 మించి సీట్లు రావని, కేంద్రంలో బిజెపికి 150 సీట్లు కూడా రావని తెలిపారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగులు ఇస్తానన్న మోడీ ఏమైందని అని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో గుర్రంకొండ మండల అధ్యక్షులు సమీరుద్దీన్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.భాషా పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే నినాదం

ప్రజాశక్తి-బి.కొత్తకోట : తంబళ్లపల్లె నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మరోసారి గెలిపించాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం పట్టణంలోని బిసి కాలనీ, నందిశెట్టివీధి వరకు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ అహ్మద్, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్‌రెడ్డి, టౌన్ కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మాలిక్, సచివాలయం కన్వీ నర్ కంచి కళ్యాణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఎస్ ఫయాజ్, జెసిఎన్ కన్వీనర్ శ్రీనివాసులు, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డిలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ద్వారకనాథరెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత తంబళ్లపల్లె నియోజకవర్గం గణనీ యమైన అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ నాసర్, భీమగాని ప్రభాకర్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్ బాషా, జయకృష్ణ, నరసింహనాయుడు, సద్దాం, అభిలాష్ రెడ్డి, ఉస్మాన్, సాయి, పవన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌రెడ్డిని ఆశీర్వదించండి :ఆర్ఆర్

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి : రాయచోటి అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి ప్రస్తుత ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మండలంలోని దిన్నెపాడు గ్రామంలో గడికోట మోహన్ రెడ్డి, సుదీప్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపిపి సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిన్నెపాడు గ్రామం ను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించామని, మరో మారు శ్రీకాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే రాయచోటి నియోజకవర్గంను మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు గడికోట ప్రభాకర్ రెడ్డి, రెడ్డయ్య ఉమాపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపిలో 100 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వే కోడూరు మండలం విపిఆర్ కండ్రిక గ్రామపంచాయతీలోని తాడివాండ్లపల్లి అరుంధతి వాడలో సుమారు 100 కుటుంబాలు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సమక్షంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, కొండూరు సుదర్శన్‌రాజు, కొండూరు రమేష్‌రాజు, కొండూరు శివరాం, గంగరాజు శివ, కొండూరు శివల ఆధ్వర్యంలో టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. పార్టీలకు, కులాలకు అతీతంగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ ఆసరా, వైఎసఆర్ చేయూత, అమ్మ ఒడి, సున్నావడ్డీ తదితర సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపడి,తమ జీవితాలు బాగుపడ్డాయని ఎల్లప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తమ కుటుంబాలు రుణపడి ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాళ్ల హేమన వర్మ, కేజిఎఫ్ ఫేం రామచంద్ర రాజు, సీనియర్ నాయకులు సుబ్బరామరాజు,అడ్వకేట్ సురేష్ బాబు,ప్రసాద్ రెడ్డి,కే నాగేంద్ర రాజు,టైలర్ శంకరయ్య, మొలకల చంగయ్య కుంచం వెంకటేష్,కుంచం నరసింహులు,కుంచం సిద్దయ్య పలిగల సిద్దయ్య, పలిగల శ్రీరాం, పలిగెల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలన అవినీతిమయం 'మండిపల్లి'

రాయచోటి : వైసిపి పాలనలో అక్రమ దోపిడీలు, భూకుంభకోణాలు, రాజకీయ కక్షసాధింపులతో అస్తవ్యస్తంగా తయారైందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలోని ఎగువఅబ్బవరం, దళితవాడ, ఎండపల్లి గ్రామంలో పెద్దకాలవపల్లె, ముసల్ రెడ్డిగారిపల్లె, పెదరామిరెడ్డిగారిపల్లె, చిన్నరామిరెడ్డిగారిపల్లెలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అబ్బవరం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామస్తులు బాణా సంచాలు పేలుస్తూ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు.గడపక గడపకు వెళ్లి టిడిపి అధినేత తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. తమకు ఒక అవకాశం ఇవ్వాలని రాయచోటి ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ,గ్రామ ముఖ్య నాయకులు ,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేనకు చంద్రశేఖర్ రాజీనామా

నిమ్మనపల్లి :నిమ్మనపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి జన సేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఈతకట్ట చంద్రశేఖర్ జనసేన పార్టీ సభ్యత్వానికి, పార్టీ మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జనసేన పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ విజయానికి కృషి చేశామని చెప్పారు. మద నపల్లి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి షాజహాన్‌బాషా తరుపున విస్తృత ప్రచారం చేశామన్నారు. టిడిపి నాయకులు తమను పట్టికో కుండా అవమాన కరంగా వ్యవరించడంతో జనసేన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తు న్నట్లు తెలిపారు. తన రాజీనామా పత్రాన్ని జన సేన పార్టీ నాయ కులు పసుప ులేటి హరి ప్రసా ద్‌కు, జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరికి అందజేసినట్లు పేర్కొన్నారు.



రూపానందరెడ్డిని, అరవ శ్రీధర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఒక్క అవకాశమిస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రైల్వేకోడూరు నియోజకవర్గంలో కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌కు ఒక్క అవకాశం ఇచ్చినట్లయితే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తారని టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామంలో గ్రామ దేవతగం గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రూపానందరెడ్డి, జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, జనసేన నాయకులు నాగేంద్ర, బృందం రెడ్డివారిపల్లెకు రాగానే గ్రామస్తులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు రాక్షస పాలన సాగిందని, ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. కోడూరు నియోజకవర్గంలో దీర్ఘ కాలిక సమస్యలు ఎన్నో ఉన్నప్పటికీ ఒకటి కూడా పరిష్కారం చేయలేదని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలలో కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలతో పాటు మేనిఫెస్టోలోని అన్ని హామీలను అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడిలో రాక, పరిశ్రమలు ఏర్పాటు చేయక, నిరుద్యోగ యువతకు ఉపాధి కరువైందని అన్నారు. రాబోయే ఎన్నికలలో కూటమిని ఆదరించి అరవ శ్రీధర్‌ను గెలిపించాలని ఆయన ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, కొప్పరపు అరవింద్, చలపతి, అనిత, దీప్తి, సర్పంచ్ సంయుక్త, మెహతాజీ బేగం పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పన టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి - కడప అర్బన్

యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఎ. అమీర్‌బాబు అన్నారు. సోమవారం కడప నగరంలోని 15 వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ సుబ్బయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మాధవి రెడ్డిని కడప పార్లమెంట్ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని అఖండ మెజార్టీ గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజాదారణ పొందాయని తెలిపారు. మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని చెప్పారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణమని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి కింద యువతకు రూ.3 వేలు ఇస్తారని తెలిపారు. వికలాంగులకు నెలకు రూ.6 వేలు, వృద్ధులకు రూ.4వేలు పెన్షన్ ఇంటి వద్ద అందజేస్తారని చెప్పారు. మరెన్నో మంచి మంచి పథకాలు మరిన్ని రావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండా సుబ్బయ్య, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది శివ శంకర్ రెడ్డి, రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు మాస కోదండరాం, మనోజ్ కుమార్, శంకర్, మహేష్, పవన్‌కుమార్, హర్షవర్ధన్, చరణ్ కుమార్, చైతన్య, కళానిధి పాల్గొన్నారు.

మామ గెలుపు కోసం కోడళ్లు ప్రచారం

ప్రజాశక్తి - చాపాడు

వైసిపి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి గెలుపు కోసం ఆయన ముగ్గరు కోడళ్లు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే కుమారులు నాగిరెడ్డి సతీమణి కవిత, అశోక్‌కుమార్‌రెడ్డి సతీమణి విష్ణుప్రియ, దుష్యంత్‌రెడ్డి సతీమణి ప్రసన్న కుమారి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యేగా ఎస్.రఘురామిరెడ్డిని గెలిపించాలని మహిళలను కోరుతున్నారు. మైదుకూరు మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో ప్రతిరోజూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ప్రచారం ముమ్మరం చేయడంతో స్థానిక పార్టీ నాయకులు వారి ఒఇనోదె కలిసి ప్రచారానికి వెళుతున్నారు. వీరితోపాటు కొన్ని గ్రామాలకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమత కూడా ప్రచారం నిర్వహిస్తున్నారు. రఘురామిరెడ్డి సతీమణి ప్రభావతమ్మ ప్రచారంలో పాల్గొంటున్నారు. తన పుట్టినిల్లు, బంధువర్గం అధికంగా ఉన్న చిన్నగురువలూరు, పెద్దగురువలూరు, ఓబులరెడ్డిపేట, శ్రీరాములపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు.





ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి కోడళ్లు



ఏకపక్షమేనా..?


- గెలుపుపై ధీమాగా జగన్‌మోహన్‌రెడ్డి
- శ్రమిస్తున్న మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
- అందరిచూపు పులివెందుల వైపే





ఎప్పుడు మాదిరిగానే అందరి కళ్లూ వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులపైనే ఉండడంతో ఇక్కడ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఇక్కడి నుంచి మూడో మారు అసెంబ్లీ బరిలోకి దిగనున్న జగన్ తన గెలుపునకు డోకాలేదనే ధీమాతో ఉన్నారు. ముఖ్యమంత్రి పీఠాన్ని రెండో సారి అధిష్టాంచాలనే పట్టుదలతో మూడో సారి బరిలోకి దిగనున్న పులివెందుల నియోజకవర్గం వైఎస్ కుటుంబానికి కోటవంటిదని చెప్పవచ్చు. యడుగూరి సందింటోల్లే (వైఎస్) పార్టీ ఏదైనా పులివెందుల్లో జెండా ఎగురవేస్తున్నారు. వైఎస్ కుటుంబం 46 ఏళ్లుగా ఓటమిని ఎరుగదు. పంచాయతీ ఎన్నికలు మొదలుకొని ఢిల్లీ ఎన్నికల వరకూ వైఎస్ కుటుంబానిదే హవానడిచింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 1978, 83, 85, 99, 2004, 2009 సంవత్సరాల్లో అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన అకాల మరణంతో 2009లో ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి విజయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2012లో ఆమె మళ్లీ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1989లో వైఎస్ సోదరుడు వివేకానందరెడ్డి, 1991 ఉప ఎన్నికల్లో వైఎస్ చిన్నాన్న పురుషోత్తంరెడ్డి గెలుపొందారు. 2014లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేసిన జగన్‌మోహర్‌రెడ్డి 75,243 ఓట్ల మెజార్టీతో ప్రత్యర్థి సతీష్‌కుమార్‌రెడ్డిపై విజయం సాధించారు. 2019 ఎన్నికల్లోనూ అతనిపై 90110 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. తాజా ఎన్నికల్లో జగన్‌తో టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి పోటీపడుతున్నారు. ప్రస్తుతం జగన్ తమ పార్టీ అభ్యర్థుల కోసం ఇతర జిల్లాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జగన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్.భారతి, ఇతర కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 2019లో వివేకానందరెడ్డి హత్య తర్వాత పులివెందుల రాజకీయం దేశవ్యాప్తంగా ఆకర్షించింది. ప్రస్తుత ఎన్నికల్లో జగన్‌కు కుటుంబ సభ్యులు పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల, వివేకా కుమార్తె డాక్టర్ సునీత వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. వివేకా హత్యపై వారు ఎంపీ అభ్యర్థి వైఎస్.అవినాష్‌రెడ్డి, సిఎం జగన్‌ను టార్గెట్ చేస్తూ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సెంటిమెంట్ రాజకీయం సాగుతోంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగుతున్న ప్రస్తుత ఎన్నికల్లో పులివెందులలో జగన్ ఒక రోజు కూడా ప్రచారం నిర్వహించలేదు. జగన్ నామినేషన్ వేసిన రోజు మాత్రమే అక్కడ సభలో పాల్గొన్నారు. ఆ తర్వాత జిల్లాలోని మైదుకూరు, ప్రొద్దుటూరు నియోజకవర్గాల్లో పర్యటించారు. జగన్ తరపున పులివెందులలో బంధువులందూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. స్వయంగా జగన్ సతీమణి వై.ఎస్.భారతి ప్రచార బాధ్యతలు స్వీకరించి బంధువులను ముందుకు నడిపిస్తోంది. ఒక్కొక్క మండలానికి ఒక్కొక్కరు చొప్పున బాధ్యతలు తీసుకుని ప్రచారం నిర్వహిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. ఇక తెలుగుదేశం అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. తొలి పర్యాయం వైఎస్ కుటుంబంతో ఆయన ఢీకొంటున్నారు. గతంలో వైఎస్.కుటుంబానికి చెందిన వివేకానందరెడ్డిపై స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించారు. ఆ భరోసాతో ఆయన ముందుకు దూసుకుపోతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించిన విజయంతో జగన్‌ను ఢీకొంటున్నారు. ఏదిఏమైనా పులివెందులలో పట్టు సాధించేందుకు టిడిపి అభ్యర్థి అష్టకష్టాలు పడుతున్నారు. పాత, కొత్త ప్రత్యర్థుల మధ్య మళ్లీ పోరు సాగుతున్నా తుది విజేత ఎవరన్నది చాలా మంది ముందే గ్రహించినా తెలుగుదేశం అభ్యర్థి తానే విజేతనవుతాననే ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. ఏదిఏమైనా పులివెందుల్లో వైఎస్ జగన్ విజయం నల్లేరుపై నడకే అన్న చందంగా ఉంటుందనేది జగమెరిగిన సత్యం.

- ప్రజాశక్తి, కడప డెస్క్.



1955 నుంచి పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వివరాలు

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ	మెజార్టీ
1955	పెంచికల బసిరెడ్డి	కాంగ్రెస్	జి.ఎం.రెడ్డి	సిపిఐ	13917
1962	సి.బాలిరెడ్డి	ఇండిపెండెంట్	పెంచికల బసిరెడ్డి	కాంగ్రెస్	5008
1967	పెంచికల బసిరెడ్డి	కాంగ్రెస్	పి.వెంకటరెడ్డి	సిపిఎం	33646
1972	పెంచికల బసిరెడ్డి	కాంగ్రెస్	ఎన్.ఆర్.దేవిరెడ్డి	ఇండిపెండెంట్	15499
1978	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్	డి.నారాయణరెడ్డి	జనతా	20496
1983	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్ ఐ	వై.బి.రెడ్డి	టిడిపి	13367
1985	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్ ఐ	డి.సదాశివారెడ్డి	టిడిపి	30842
1989	వై.ఎస్.వివేకానందరెడ్డి	కాంగ్రెస్ ఐ	జ్యోతి దేవిరెడ్డి	టిడిపి	47746
1991	వై.ఎస్.పురుషోత్తంరెడ్డి	కాంగ్రెస్ ఐ	బాలస్వామిరెడ్డి	టిడిపి	97448
1994	వై.ఎస్.వివేకానందరెడ్డి	కాంగ్రెస్ ఐ	ఎస్.రామమునిరెడ్డి	టిడిపి	71580
1999	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్ ఐ	ఎస్.సతీష్‌కుమార్‌రెడ్డి	టిడిపి	30009
2004	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్ ఐ	ఎస్.సతీష్‌కుమార్‌రెడ్డి	టిడిపి	40777
2009	వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి	కాంగ్రెస్ ఐ	ఎస్.సతీష్‌కుమార్‌రెడ్డి	టిడిపి	68681
2010	వై.ఎస్.విజయమ్మ (ఉ.ఎ.)	కాంగ్రెస్ ఐ	ఏకగ్రీవం		
2012	వై.ఎస్.విజయమ్మ (ఉ.ఎ.)	వైసిపి	వై.ఎస్.వివేకానందరెడ్డి	కాంగ్రెస్ ఐ	81373
2014	వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి	వైసిపి	ఎస్.సతీష్‌కుమార్‌రెడ్డి	టిడిపి	75243
2019	వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి	వైసిపి	ఎస్.సతీష్‌కుమార్‌రెడ్డి	టిడిపి	90110

ఇండియా వేదికతోనే అభివృద్ధి

కమలాపురం, రాజంపేట ఎన్నికల ప్రచారంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

ఇండియా వేదికతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, అప్పుల ఊబిలో కూరుకుపోయేలా తయారు చేశారని పేర్కొన్నారు. సోమవారం కమలాపురం నియోజకవర్గ ఇండియా వేదిక సిపిఐ అభ్యర్థి గాలిచంద్ర కంకి కొడవళి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా చింతకొమ్మదిన్నె మండలం అంగడి వీధి, ప్రొఫెసర్స్ కాలనీ, చిన్నమునతిరెడ్డిపల్లె బాబానగర్, తెలుగుగంగ కాలనీ, మామిళ్లపల్లె చుట్టుపక్కల పల్లెల్లో ఇండియా వేదికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డికి, సిపిఐ అభ్యర్థి గాలి చంద్రకు ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ల కోసం వైసిపికి ఏమాత్రం తగ్గకుండా టిడిపికూడా డబ్బులు పంపిణీ చేస్తుందని ఇలాంటి సంస్కృతిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులకు, పేదలకు, నిరుద్యోగులకు, కార్మికులకు ఏమాత్రం పదేళ్ల కాలంలో న్యాయం చేసింది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మత ప్రాతిపదికన దేశాన్ని విభజించి దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి అధికార దాహం తీర్చుకోవాలని చూస్తుందని విమర్శించారు. దేశంలో 20కోట్ల మంది ముస్లిములు12 కోట్ల మంది క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, పార్శీలు, దళిత బడుగు బలహీనవర్గాలు అందరినీ వంచించి కేంద్ర ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని చూస్తుందని దీని ప్రజలు సహించరన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం పోలీసులతో కలిసి అరాచక పాలన చేస్తోందని దానికి కేంద్ర ప్రభుత్వం కూడా తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. కమలాపురం నియోజకవర్గానికి యువకుడు, విద్యావంతుడు, నిరంతర ప్రజా సమస్యలపై పోరాటం చేసే గాలి చంద్రను గెలిపించాలని కోరారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఓబులేసు మాట్లాడుతూ ఇండియా వేదికన అభ్యర్థులను గెలిపిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎల్. నాగసుబ్బారెడ్డి, ఎన్.వెంకటశివ, గుంటి వేణుగోపాల్, కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్రావు, కె.సి. బాదుల్లా, బషీరున్నిసా పాల్గొన్నారు.



చింతకొమ్మదిన్నె : మాట్లాడుతున్న రామకృష్ణ

రాజంపేట అర్బన్: మతోన్మాద బిజెపిని ఓడించి ప్రజాస్వామ్య వ్యవస్థను నిలబెట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రాఘవులు అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపు కోసం రాజంపేటలోని ఐసిడిఎస్ కార్యాలయం నుంచి మార్కెట్, పాత బస్టాండు, ఆర్ఎస్ రోడ్డు మీదుగా సమద్ థియేటర్ వరకు సిపిఐ, సిపిఎం నాయకులు రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయనమాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ, ముస్లిముల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి మనువాద సిద్ధాంతాలను అవలంబిస్తోందని అన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ఈ పదేళ్లలో నిరుద్యోగ యువత కోసం ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లౌకిక రాజ్యాంగాన్ని సైతం మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేస్తారని అన్నారు. ముస్లింలు, క్రైస్తవులు, దళితులకు రిజర్వేషన్లు కూడా తొలగిస్తారని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిందేమీ లేదని, ఇసుక మాఫియా, మైనింగ్, వైన్ మాఫియాలకు పాల్పడి నేడు ఒక్కో ఓటరుకు వేల రూపాయలు కుమ్మరించి ఓటు కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఎన్‌డిఎ కూటమిలోని బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్లమెంటుకు పంపకూడదని అన్నారు. రాజంపేట అసెంబ్లీ సిపిఐ అభ్యర్థి బుక్కే విశ్వనాథనాయక్‌ను, పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బషీద్‌లకు మద్దతు తెలిపి ఓట్లు వేసి, గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జులు ఈశ్వరయ్య, బాబు బాయ్, సిపిఎం, సిపిఐ, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు

ప్రజాశక్తి - మైదుకూరు

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని మైదుకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు పేర్కొన్నారు. సోమవారం మైదుకూరు పట్టణంలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి, టిడిపి రాష్ట్రాన్ని అన్ని రకాలా అభివృద్ధి చేయలేదన్నారు. కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిల, మైదుకూరు ఎమ్మెల్యేగా తనను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి శ్రీరాములు



అన్నమయ్య సర్కిల్ వద్ద మాట్లాడుతున్న మాధవి

శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

- టిడిపి కడప అసెంబ్లీ అభ్యర్థి ఆర్.మాధవి

ప్రజాశక్తి - కడప అర్బన్

అధికారంలోకి వచ్చిన వెంటనే తాము కడప నగరంలో నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కడప నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి పేర్కొన్నారు. ఎన్నికలు కేవలం వారం రోజులు మాత్రమే ఉన్నాయని టిడిపి కడప ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తాను గెలవడం ఖాయమని, మెజార్టీ కోసం వెయిటింగ్ చేస్తున్నానని పేర్కొన్నారు. మంగళవారం అన్నమయ్య కూడలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8 నెలలుగా కడప నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై తిరుగుతూ ఉన్నానని చెప్పారు. ఎమ్మెల్యే అంజాద్ బాషా ఈమె ఎక్కడి నుంచి వచ్చింది అని మాట్లాడుతున్నారు అని, పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ఆయన పేదల సమస్యలను ఏనాడైనా తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చింది అని కారణం చూపి పేదలకు పెన్షన్ కట్ చేయడం దుర్మార్గమన్నారు. పెన్షన్ వీరి ఇళ్లలో నుంచి ఇవ్వలేదని ప్రజలు గుర్తు ఉంచుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కార్పొరేటర్‌గా గెలవాల్సిన అవసరం లేదని ప్రజలకు సేవ చేయాలని ఆలోచన ఉంటే సరిపోతుందన్నారు. మున్సిపల్ స్టేడియం ఎదుట జే బ్రాండ్ మందుల విక్రయం ద్వారా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అధికారంలోకి రాగానే అక్కడి నుంచి షాపులను తొలగిస్తామని హామీ ఇచ్చారు. వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించి వైసిపి కరపత్రాలు పంపిణీకి ఉపయోగించుకునేందుకు సిగ్గుండాలన్నారు. కడపను సుందర నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. వీధి వ్యాపారులకు లైసెన్సులు ఇస్తామని, పోలీసుల బెదిరింపుల నుంచి రక్షిస్తామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ హైస్కూల్ వద్ద జీపు స్టాండ్‌ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి వారిని గెలిపిస్తే కడపలోనే గంజాయి పండిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి, నాయకులు జిల్లాని బాష, శంకర్, సునీత, అంజి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని మరోసారి కొనసాగించండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జగన్ సంక్షేమం, రాచమల్లు అభివృద్ధిని మరోసారి ప్రజలు ఓట్లు వేసి గెలిపించి కొనసాగించాలని వైసిపి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమత, ఆయన సోదరి శిరీషా కోరారు. సోమవారం వారు స్థానిక వైసిపి నాయకులతో కలిసి సోములవారిపల్లె పంచాయతీ సర్పంచు ప్రశాంతి ఆధ్వర్యంలో ఈశ్వరరెడ్డి నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైసిపి అధికారంలోకి వస్తేనే నవరత్నాల లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ, వైసిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, గుమ్మళ్ల పద్మావతి, ఉప సర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య, ఒకటవ ఎంపిటిసి గోటూరు బాల గురమ్మ, వెంకటేష్, రెండవ ఎంపిటిసి పల్లా లక్ష్మీదేవి, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల నమ్మకం జగన్

- కడప వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప : బడుగు బలహీన వర్గాల నమ్మకం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కడప వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా ప్రజలను, మహిళలను అభ్యర్థించారు. సోమవారం కడప నియోజకవర్గంలోని 48 వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రియాజ్ హాల్ ఎదురుగా లోహియా నగర్ వద్ద నుంచి గడప గడపకు వెళ్లి వైసిపి జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వన్ని ఆకాండ మెజారిటీతో గెలుపించాలని ప్రజలను కోరారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడప నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్తిగా తనను, కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై.ఎస్.అవినాష్ రెడ్డి ఫ్యాన్ గుర్తు పైన ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.



ప్రచారం నిర్వహిస్తున్న అంజాద్‌బాషా

ప్రజాశక్తి

వైసిపి అభ్యర్థులను గెలిపించండి : భారతి

ప్రజాశక్తి - చక్రాయపేట

పులివెందుల ఎమ్మెల్యేగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, కడప ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిఎం జగన్ సతీమణ వైఎస్ భారతి ఓటర్లను కోరారు. మండలంలోని సురభి గ్రామం బాల తిమ్మయ్యగారి పల్లెలో సోమవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామంలో ఘనస్వాగతం పలి కారు. వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి, ఎంపిటిసి వేదమూర్తి, సురభి సింగల్ విండో అధ్యక్షుడు సురేష్‌కుమార్ రెడ్డి, ఆ గ్రామ సర్పంచు శ్రీనివాసులు, స్కూల్ కమిటీ మాజీ చైర్మన్ రామాంజనేయులు, బీగాల రమణయ్య, బీగాల నారాయణ, అంతల చెన్నకృష్ణ ఆధ్వ ర్యంలో వైఎస్ భారతి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చెప్పినదానికంటే ఎక్కువ చేశారని, ఇకమీదట కూడా మరింత చేస్తారని ఓటర్లకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజులరెడ్డి, మాజీ ఎంపిపి రుక్మాంగదరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, మండల సమన్వయకర్త ఓబుల్‌రెడ్డి, యూత్ కన్వీనర్ రామాంజుల్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ భారతి

వైసిపితోనే పేదలకు సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వైసిపి ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్ లక్ష్మి భార్గవి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పులివెందుల 22వ వార్డులో సోమవారం వైసిపి శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మిభార్గవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ సిఎం అయితేనే సంక్షేమ పథకాలు వస్తాయన్నారు. వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే జమ్మలమడుగు అభివృద్ధి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే జమ్మల మడుగు అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి మూలే సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం మండల పరిధిలోని అంజనాపురం, హనుమంతగిరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ జనంతో మమేకమయ్యారు. చివరగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేస్తూ.. తనను రెండవసారి ఎమ్మెల్యేగా, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో గూడెంచెరువు సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, వెంకట రమణ, సుబ్రమణ్యం, డాక్టర్ అగస్టీన్ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఓటర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మూలె సుధీర్‌రెడ్డి

కూటమి అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎన్‌డిఎ కూటమి కడప పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను గెలిపించాలని సి.ఆదినారాయణరెడ్డి కోరారు. సోమవారం ఉప్పలపాడు, మోరగుడి, గూడెంచెరువు, పి.బొమ్మేపల్లి, అంబవరం, సున్నపురాళ్లపల్లె, కన్నెలూరు, దిగువపట్నం, బురుజు, పల్గాడిమోటు, నాగులకట్ట, బిసి కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆలోచించి ఓటేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మోరగుడి సర్పంచ్ కొండయ్య, గూడెంచెరువు బాలు, ఖాదర్, బొమ్మేపల్లి మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, అంబవరం రామయ్య, కాటిరెడ్డి పాల్గొన్నారు.

'వరద' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

టిడిపిని గెలిపించి రాష్ట్రాన్ని ముందంజలో ఉంచేందుకు సహక రించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి కోరారు. సోమవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు దస్తగిరిపేట, నడింపల్లె ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరమని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని వరద అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, నాయకులు జయలింగారెడ్డి, స్థానిక నాయకులు కౌన్సిలర్ మునీర్, షేక్ హుస్సేన్, గోరా షాషావల్లి, హమీద్, బషీర్, యాసిన్, అబ్రార్, అయిమాన్, విమల్, విలీసెన్, ఖలీల్ పాల్గొన్నారు.


ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎన్.వరదరాజులరెడ్డి

అభివృద్ధి చేయడంలో వైసిపి నిర్లక్ష్యం

వేంపల్లె : అభివృద్ధి చేయడంలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతోపాటు అప్పులు ఎక్కువై సంక్షేమం సంక్షోభంలో పడిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేవలం అయిదేళ్లలో జగన్ ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు.

FORMAT C-1
(for candidate to publish in Newspaper, TV)

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **M.SHAJAHAN BASHA @ Mohammed Shajahan Basha**

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024

Name of the Constituency : **164 - Madanapalle Assembly Constituency of Andhra Pradesh State**

I, **M.Shajahan Basha @ Mohammed Shajahan Basha** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

SI.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM Court, Madanapalle	C.C. 696/ 18	Stay Petition Pending	1) U/s 427, 457, 360 IPC
2	JFCM Court, Madanapalle	C.C. 252/ 19	For appearance	2) U/s 160 IPC
3	JFCM Court, Madanapalle	C.C.398/ 22	For appearance	3) U/s 143, 147, 341
3	JFCM Court, Madanapalle	M.C.18/22	For appearance	4) U/s 151 CRPC
4	JFCM Court, Madanapalle	M.C.762/ 22	For service of Summons	5) U/s 143, 149, 269, 271, 290, 341 IPC, 3-EDA
5	JFCM Court Madanapalle	C.C. 762/ 22	For service of Summons	5) U/s 143, 149, 269, 271, 290, 341 IPC, 3-EDA
6	JFCM Court Madanapalle	C.C. 52/ 22	For service of Summons	5) U/s 151CRPC
7	JFCM Court Madanapalle	C.C. 6/24	For appearance	7) U/s 143, 341, 269, 271, 290 R/w 149 IPC 3 of DA
8	JFCM Court Madanapalle	C.C. 274/ 22	For service of Summons	8) U/s 143, 341, 188, 290 R/w 149 IPC
9	Principal Junior Civil Judge, Madanapalle / Judicial First Class Magistrate, Madanapalle	FIR No. 44/2022 of Nimma napalle P.S	Under Investigation Charge sheet not filed	U/s 188, 171 H IPC
10	Principal Junior Civil Judge, Madanapalle /Judicial First Class Magistrate, Madanapalle	FIR No.79/ 2023of P.S	Under U/s Investigation Charge sheet not filed	147, 148, 153, 307, 115, 109, 323, 324, 506 R/w 149

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	NIL	NIL	NIL

6(A) I have given full and update information to my political party about all pending criminal cases against me.

Sd/- M.Shajahan Basha @
Mohammed Shajahan Basha, MLA Contesting Candidate,
164 - Madanapalle Assembly Canstituency



ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎస్‌పి మురళీధరన్

ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో సోమవారం ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రొద్దుటూరు డిఎస్‌పి మురళీధరన్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ముందు ఆయన ఓటరు అవగాహన విధానం, ఎలక్షన్ల సమయంలో వాలంటీర్ల సేవల గురించి విద్యార్థులకు వివరించారు. ఓటు మన హక్కు దాన్ని వినియోగించుకోవాల్సిన బాధ్యత మనకుంది అనే నినాదాలతో విద్యార్థులు గీతాశ్రమం నుంచి సూపర్ బజార్ రోడ్డులో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అర్కటవేముల హరి నారాయణ, కాలజి కో-ఆర్డినేటర్ పి.గౌరీశంకర్, ఎన్‌సిసి ట్రైనర్ దావీద్ పాల్గొన్నారు.

ఫోన్ పే ఉంటేనే మద్యం

లింగాల : మద్యం కావాలంటే తప్పనిసరిగా ఫోన్ పే ఉండాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పరిస్థితుల్లో మద్యం దుకాణం వద్ద మందుబాబులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం బెల్టు షాపులకు వెళ్లకుండా కట్టడి చేసేందుకు ఈ ప్రయత్నం. మందు కోసం వచ్చిన వారు కొందరు వద్ద ఫోన్ పే లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మద్యం కోసం ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లిస్తామంటే మద్యం షాపు వద్ద ఫోన్ పే లేదని నిర్వాహకులు చెప్పేవారు. ఇప్పుడు ఫోన్ పే ఉంటేనే మద్యం.. అదీగాక 20 రోజుల నుంచి మద్యం షాపు సాయంత్రం 6 గంటలకే క్లోజ్ చేస్తున్నారు. మందుబాబులు ఆయా గ్రామాల్లోని బిల్టు షాపుల వద్దకెళ్లి ఒక బాటిల్‌పై రూ.50 నుంచి రూ.70 వరకు అదనంగా ఇచ్చి మద్యం తెచ్చుకుంటున్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లే 234 మంది యాత్రికుల కోసం నగరంలోని పాత రిమ్స్‌లో ఉన్న యుపిహెచ్‌సి రాధాకృష్ణ నగర్‌లో ప్రత్యేక వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న హజ్ యాత్రకి వెళ్లే 12 మందికి సోమవారం వ్యాక్సిన్ వేశామన్నారు మిగతా వారికి ఈ నెల 9 లోపు 8 గంటల నుంచి రాధాకృష్ణ నగర్‌లో వాక్సినేషన్ వేయించుకోవాలని తెలిపారు.

అధ్వానం.. గ్రామీణ రోడ్లు

ఇబ్బందులు పడుతున్న పాదచారులు, వాహనదారులు

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. గుంతలు ఏర్పడి కంకర, రాళ్లు బయట పడి పూర్తిగా దెబ్బతిన్నాయి. రోడ్లు పూర్తిగా పాడైపోవడంతో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నల్లబల్లె నుండి రాజుల గురు వాయపల్లె, ముద్దనూరు నుండి చెన్నారెడ్డిపల్లెకు, బొందలకుంట నుండి బడుగువారిపల్లె, తిమ్మాపురం నుండి రాజుల గురు వాయపల్లె, నొస్సం వారిపల్లెకు, ఉప్పలూరు నుండి మాదన్నగారిపల్లెకు వెళ్లే రోడ్లు పూర్తిగా పాడైపోయాయి. గుంతలు ఏర్పడి కంకర రాళ్లు బయట పడి చాలా అధ్వానంగా ఉన్నాయి. బైకులు, ఆటోల్లో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా గ్రామాలకు ఆటో, వాహనాలు, బైకుల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు, గ్రామ ప్రజలు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అయిదేళ్లల్లో ఒక్క గ్రామానికి కూడా కొత్తగా రోడ్లు ఏర్పాటు చేయలేదని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. కనీసం రోడ్లు మరమ్మతులు కూడా చేయలేదని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. గుంతల రోడ్లలో తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు.



కంకర, రాళ్లు తేలిన బడుగువారిపల్లెకు వెళ్లే దారి



మాట్లాడుతున్న ఆంధ్ర పెన్షనర్ సంఘం నాయకులు

అరాచక పాలనను తరిమేద్దాం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోతున్నాయని, ఆ పాలనను తరిమేద్దామని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించాలని కోరారు. ఎపి గంజాయి రాష్ట్రంగా మారిందన్నారు. మీ ఓటు ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చుకునే ఓ మంచి అవకాశం వచ్చిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తేనే యువత, రైతులు బాగుంటారన్నారు. మార్పు అనేది పులివెందుల నుంచి ప్రారంభం కావాలన్నారు. దేశమంతా ఇప్పుడు పులి వెందుల వైపు చూస్తోందన్నారు. పులి వెందులలో బీటెక్ రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పిఎస్ఎన్ మూర్తి, టి.నాగసుబ్బయ్య, కె.వెంకటేశ్వర్లు, ఎన్.శ్రీనివాసులు, సుభాన్ బాషా పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం, నూజివీడు ట్రిపుల్‌ఐటిలో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాల నిమిత్తం సోమవారం అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. పదో తరగతి ఫలితాలు వచ్చినప్పటి నుంచి విద్యార్థులు ట్రిపుల్‌ఐటి నోటిఫికేషన్ విడుదల కోసం ఎదురు చూస్తున్నారు. నోటిఫికేషన్ సకాలంలో అధికారులు విడుదల చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ట్రిపుల్‌ఐటి కళాశాలలో దరఖాస్తు కోసం విద్యార్థులు గుర్తింపు పొందిన బోర్డు నుండి పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ట్రిపుల్‌ఐటిలో సీటు రావాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుంది. సీట్లు కేటాయింపులో ఎపి విద్యార్థులకు 85 శాతం వాటా కల్పిస్తారు. మిగిలిన 15 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రిపుల్‌ఐటి విద్యార్థులకు రెండేళ్ల పియూసితోపాటు, నాలుగేళ్ల బీటెక్ ఇంటిగ్రేటెడ్ కోర్సును బోధిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడులో ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లున్నాయి. వీటిల్లో 4,400 సీట్లు ఉన్నా8యి. ఒక్కో ట్రిపుల్‌ఐటికి 1100 ప్రకారం సీట్లు ఉన్నాయి. వైఎస్ఆర్ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇంజనీరింగ్ వృత్తి విద్యా కోర్సులు చదవాలనే ఆశయంతో ట్రిపుల్‌ఐటిలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది వీలైనంత తొందరగా ప్రవేశాల ప్రక్రియ ముగించి, జులై నాటికి తరగతులు ప్రారంభించాలని అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఒసి కోటా కింద విద్యార్థులకు నూజివీడు ట్రిపుల్‌ఐటిలో 599, ఇడుపులపాయలో 588, ఒంగోలులో 584, శ్రీకాకుళంలో 583 సీట్లు ఉన్నాయి. బిసి-ఎ కోటా కింద నూజివీడులో 594, ఇడుపులపాయలో 584, ఒంగోలులో 583, శ్రీకాకుళంలో 582 సీట్లు కేటాయించారు. బిసి-బి కోటా కింద నూజివీడులో 592, ఇడుపులపాయలో584, ఒంగోలులో 583, శ్రీకాకుళంలో 582 సీట్లు ఉన్నాయి. బిసి-సి కింద నూజివీడులో 586, ఇడుపులపాయలో 557, ఒంగోలులో 571, శ్రీకాకుళంలో 549 సీట్లు ఉన్నాయి. బిసి-డి కోటా కింద నూజివీడులో 590, ఇడుపులపాయలో 582, ఒంగోలులో 582, శ్రీకాకుళంలో 581 సీట్లు ఉండగా బిసి-ఇ కోటా కింద నూజివీడులో 588, ఇడుపులపాయలో 584, ఒంగోలులో 582, శ్రీకాకుళంలో 578 సీట్లు ఉన్నాయి. ఎస్‌సి కోటా కింద నూజివీడులో 584, ఇడుపులపాయలో 576, ఒంగోలులో 574, శ్రీకాకుళంలో 574 సీట్లు ఉన్నాయి. ఎస్‌టి కోటా కింద నూజివీడులో 575, ఇడుపులపాయలో 564, ఒంగోలులో 561, శ్రీకాకుళంలో 560 సీట్లు ఉన్నాయి. ఇడబ్ల్యూఎస్ కోటా కింద నూజివీడులో 593, ఇడుపులపాయలో 583, ఒంగోలులో 582, శ్రీకాకుళంలో 581 సీట్లను అధికారులు కేటాయించారు.

హామీల అమలులో మోడీ విఫలం

ప్రజాశక్తి - బద్వేలు

కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ప్రజలను నవంచనకు గురిచేశారని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విపలమయ్యారని సిపిఎం పట్టణ కార్యదర్శి ముడియం చిన్ని పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనంలో 'నయవంచన'అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని, నల్ల డబ్బు వెలికి తీసి ప్రతి అకౌంట్లో జమ చేస్తానని హామీ ఇచ్చి బ్యాంక్ అకౌంట్‌లో ఇప్పటివరకు ఒక రూపాయి అయినా వేసిన పాపాన పోలేదన్నారు. ఉద్యోగాలు ఇచ్చిన మాట పక్కన పెడితే ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానికి కట్టబెట్టారని వాపోయారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు పరిశ్రమ, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని ఇచ్చినటువంటి మాటకు కట్టుబడలేదన్నారు. కడప జిల్లాలో పరిశ్రమ పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షమంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు ప్రజల ఆలోచించి సరైన సమయంలో సరైన విధంగా ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగనపల్లి నాగార్జున ఉప్పలూరు ఆంజనేయులు కోటపాటి రామకృష్ణ ఇమ్మానేలు సురేంద్ర నాగేంద్ర నాగేశ్వరి పాల్గొన్నారు.



నయవంచన పుస్తకావిష్కరణలో సిపిఎం నాయకులు

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి

అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్


అధికారులకు సూచనలు ఇస్తున్న అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. ఆదివారం పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో టిడిపి నాయకులు, రిటర్నింగ్ అధికారి మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో సోమవారం రాజంపేటలో నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజంపేట రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రాజెక్ట్ ఎక్స్‌పో' నిర్వహించిన 'ఆదిత్య' విద్యార్థులు


విద్యార్థులతో కలిసి విద్యుత్ సైకిల్‌ను చూపుతున్న డైరెక్టర్ రామలింగారెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఇఇఇ, సిఎస్ఇ డిపార్ట్మెంట్ల ఆధ్వర్యంలో 'ప్రయోగాత్మక ప్రదర్శన'ను నిర్వహించారని డైరెక్టర్ రామలింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో తయారు చేయబడిన వివిధ యంత్రాలను, ప్రాజెక్టులను కార్యక్రమంలో ప్రదర్శించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్(ఇఇఇ) విభాగానికి చెందిన విద్యార్థులు పి.సాయి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఎండి. అనిష్, పి. శ్రీనివాసులు, ఎన్.సుదర్శన్, ఎం.ఎస్.వసీం, కె.నరసింహులు ఆరుగురు సభ్యుల బృందం అద్భుతమైన తమ ప్రతిభతో 'స్మార్ట్ ఎలక్ట్రిక్ బైస్కిల్' తయారు చేశారని చెప్పారు. లిథియం అయాన్ బ్యాటరీ, బిఎల్ డిసి మోటర్‌తో తయారు చేశారని అన్నారు. దీనిని వాయిస్ కమాండ్‌తో ఆపరేట్ చేయవచ్చునని చెప్పారు. ఒకసారి చార్జ్ తో 30 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని దీనిని ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరల కన్నా చాలా తక్కువ ఖర్చుతో ప్రజలు సురక్షితంగా ప్రయాణించే విధంగా తయారు చేసినట్లు తెలిపారు. ఈ బృందానికి మార్గ దర్శకంగా ఎం.లోకేష్ మార్గదర్శకత్వం వహించినట్లు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు సైతం వివిధ రకాల టెక్నికల్, నాన్ టెక్నికల్ ప్రాజెక్టులను ఈ కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టులలో ఐఒటి ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ప్రాజెక్ట్ చాలా అద్భుతంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ఉపయోగించుకొని ప్రతికూల సమయంలో కూడా పట్టణ వాతావరణ సమస్యల్ని పరిష్కరించవచ్చునని అన్నారు. రాత్రి సమయంలో ట్రాఫిక్ రద్దీలో ఎదురయ్యే వివిధ సవాళ్లను పరిష్కరించడానికి సమగ్ర విధానాన్ని అందజేస్తుందని చెప్పారు. స్మార్ట్ ఎలివేటింగ్ బ్రిడ్జిలు, ఇంటలిజెంట్ స్ట్రీట్ లైట్లు, డైనమిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ సిస్టములతో సహా సాంకేతికలు ఉపయోగించడం ద్వారా ఇది పట్టణ ప్రకృతి దృశ్యాన్ని ప్రాథమికంగామారుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సతీష్‌బాబు పాల్గొన్నారు.

పటిష్టంగా ఇవిఎం స్ట్రాంగ్ రూముల భద్రత

- అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్


ఇవిఎం స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేస్తున్న అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

ఇవిఎం స్ట్రాంగ్ రూముల భద్రత అత్యంత పగడ్బందీగా ఉండాలని అన్నమయ్య జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు. సోమవారం కోడూరు మండలం అనంతరాజుపేట ఉద్యానవన యూనివర్సిటీ రైల్వేకోడూరు నియోజకవర్గానికి సంబంధించిన ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ నుంచి ఇవిఎంలను పోలింగ్ స్టేషన్లకు తరలించేందుకు పగడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇవిఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సిన బస్సులకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీకి సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూముకు తీసుకువచ్చిన ఇవిఎంలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తిరిగి వాటిని జిల్లా కేంద్రం రాయచోటి నందలి పర్మనెంట్ స్ట్రాంగ్ రూమునకు తరలించేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఉద్యాన కళాశాలలో జరుగుతున్న మాక్ పోల్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో రాజంపేట ఆర్డీవో మోహన్ రావు, కోడూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లీలారాణి, సంబంధిత తహశీల్దారులు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

- సిఐ సూర్యనారాయణ వెల్లడి

ప్రజాశక్తి- బి.కొత్తకోట

పెద్దఎత్తున అక్రమంగా నిల్వ ఉంచిన కర్ణాటక మద్యాన్ని బి.కొత్తకోట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిఐ ఎన్.సూర్యనారాయణ కథనం మేరకు..కర్ణాటక మద్యం నిల్వ ఉన్నట్లు అందిన ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. మండ లంలో ఆలేటివారిపల్లి గ్రామ సమీపంలో ఉన్న చంద్రాయుడు వ్యవసాయ పొలంలో కర్ణాటక అక్రమ మద్యం నిల్వ ఉందని వచ్చిన సమాచారం మేరకు ఆ స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. అక్కడ ఎండిన వేరుశెనగ గడ్డివాము కింద 8 సంచులలో 38 బాక్సులులలో 90 ఎం.ఎల్. పరిమాణం కలిగిన సుమారు 3,642 టెట్రా ప్యాకెట్లు అక్రమ మద్యాన్ని గుర్తించామన్నారు. కర్ణాటక మద్యం ప్యాకెట్లను పోలీస్ స్టేషన్ తీసుకవెళ్లి కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. .స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారుగా రూ.1.45లోలు ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల వేళ కర్ణాటక అక్రమ మద్యం రవాణా, విక్రయాలపై గట్టిగా నిఘా ఉంచామన్నారు. ఎన్నికల వేళ ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారన్నారు.


చిత్రలేఖనం పోటీలో విద్యార్థులు

మానసిక వికాసానికి చిత్ర లేఖన నైపుణ్యం

ప్రజాశక్తి-రాయచోటి

జనవిజ్ఞాన వేదిక వారు నిర్వహిస్తున్న వేసవి వినోదం శిక్షణ శిబిరంలో పిల్లల మానసిక వికాసానికి చిత్రలేఖన నైపుణ్యం, ఒరిగామి కళ నేర్పిస్తున్నట్టు జన విజ్ఞాన వేదిక జిల్లా సమతా కన్వీనర్ శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలో విజ్ఞాన్‌స్కూల్‌లో ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంపులో భాగంగా పిల్లలకు కాగితాల, అట్టముక్కలతో వివిధ రకాల మాస్కులు తయారీ నేర్పిస్తున్నట్లు రాజశేఖర్ తెలిపారు. పిల్లలకు కళలు నేర్పించడం వలన వారిలో ఏకాగ్రత, సహనం, సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు. .పిల్లలు సెల్‌ఫోన్ వ్యసనానికి అలవాటు పడకుండా ఇటువంటి హస్తకళ నైపుణ్యం నేర్చుకోవాలని తెలిపారు. ఈ వేసవి వినోద కార్యక్రమం పిల్లలందరికీ ఉచితంగా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు డాన్స్ మాస్టర్ శివ, ప్రభోదాత్మక గీతాలకు నృత్యాలను నేర్పించారు. కార్యక్రమంలో బయారెడ్డి , ఆంజనేయులు, ప్రతాప్‌రెడ్డి ,రవీంద్రనాథ్‌రెడ్డి ,రామయ్య రెడ్డప్పరెడ్డి, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యమా..పెద్దిరెడ్డి రాజ్యమా ? :'నల్లారి'

ప్రజాశక్తి-పెద్దమండ్యం

భారత దేశంలో ప్రజాస్వామ్య అమల్లో ఉంటే ఆంధ్రలో మాత్రం పెద్దిరెడ్డి రాజ్యం అమల్లో ఉందని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తురకపల్లి, కలిచెర్లలో తంబళ్లపల్లి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి జయచంద్రారెడ్డితో కలిసి రోడ్‌షో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజాస్వామ్యమా..పెద్దిరెడ్డి రాజ్యమా అని ప్రశ్నించారు. హంతకులు, రౌడీలు, కబ్జా కోరులు, దోపిడీ దారులు పాలకులుగా ఉన్నారని విమర్శించారు. ప్రజల భూములపై హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బి.సి సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్, మాజీమండల అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, సిద్దవరం ప్రసాద్ పాల్గొన్నారు.

పీలేరులో ప్రశాంతంగా పోలింగ్

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు రోజుల పాటు జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 2,304 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని 92 శాతం పోలింగ్ నమోదైంది. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గం నుంచి ఎన్నికల విధులకు హాజరుకానున్న 2,507 మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం అర్హత సాధించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే వారు తమ ఓటు హక్కును ముందుగా వినియోగించుకోడానికి వీలు కనిపిస్తూ పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో 7 పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేశారు. ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు జరిగిన ఈ పోలింగ్ లో మొదటి రోజు ఆదివారం 1,702 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన 805 మంది ఓటర్లలో 602 మంది ఓటర్లు సోమవారం జరిగిన రెండవ రోజు పోలింగ్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు 100 శాతం తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్న ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం మరో రెండు రోజులు గడువు పెంచింది. పోలింగ్ సరళిని కేంద్ర ఎన్నికల పరిశీలకులు కవిత ఎస్ పన్నికర్ తనిఖీ చేశారు. కారక్రమంలో పీలేరు నియోజకవర్గం ఆర్ఒ జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.


పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న పరిశీలకులు


నియామక పత్రాన్ని అందిస్తున్న అల్లాబకాష్

డిసిసి మైనార్టీ చైర్మన్‌గా నయాబ్ సయ్యద్ అలీ

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లా డిసిసి మైనార్టీ చైర్మన్‌గా పట్టణానికి చెందిన నయాబ్ సయ్యద్ అలీని నియమిస్తూ సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు షేక్ అల్లా బకాస్ నియామక పత్రాలను అందించారు.గతంలో ఉన్న డిసిసి మైనార్టీ చైర్మన్ మన్సుర్‌అలీఖాన్ పార్టీ నుంచి బయటకు వెళ్లిపోవడంతో సార్వత్రిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఆయన స్థానంలో నయాబ్ సయ్యద్ అలీని నియమించారు. పట్టణానికి చెందిన మహమ్మద్‌అలీ, నయాబ్ సాదిక్, నయాబ్ అలీ, షేక్ రిజ్వాన్, షేక్ ఫైరోజ్‌లతో 20 మంది యువకులు కలిసి డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేయడమే కాకుండా రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, సేవాదళ్ చైర్మన్ అమిర్‌బాషా, డిసిసి జనరల్ సెక్రటరీ మహమ్మద్ అలీ ఖాన్, జిల్లా కార్యదర్శి బషీర్ బేగ్, డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్‌బాషా, మదనపల్లి టౌన్ ప్రెసిడెంట్ సాహెబ్, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కలకడ

పీలేరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైసిపి నాయకులు చేరారు. మండలంలోని నడిమిచర్లకు చెందిన వైసిపి నాయకులు మోహన్‌రామిరెడ్డి, నరేష్ కుమార్‌రెడ్డి, జగదీష్‌రెడ్డిలకు చెందిన అను చరులు వైసిపి నుంచి టిడిపిలోకి చేరినట్లు టిడిపి సీనియర్ నేత బివి.స్వామి తెలిపారు. వైసిపిలో తమకు అనుచితమైన స్థానం లేక పోవడంతో తామంతా టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రమైన కలకడలో టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేసినట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కిషోర్‌కుమార్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మండిపల్లి' కుటుంబం నీతికి మారుపేరు

- మాజీ ఎంపీ పాలకొండ్రాయుడు

ప్రజాశక్తి-రాయచోటి

మండిపల్లె కుటుంబం నీతికి మారుపేరని మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ రాయుడు పేర్కొన్నారు. సోమవారం రాయచోటి మండలం బోయపల్లెలో ఎన్నికల బహిరంగ సమావేశంలో ఆరయచోటి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకొండ రాయుడు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పనిచేస్తే టిడిపి విజయం సాధిస్తుందని అన్నారు. మండిపల్లి కుటుంబం నీతి నిజాయితీగా మారుపేరని, ఒక్క అవకాశం ఇవ్వాలని అన్నారు. రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వర్షం వచ్చేలాగా ఉన్న లెక్కచేయకుండా తన గెలుపు కోసం సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన పాలకొండ రాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.